కలెక్టర్‌పై దాడిని ఖండించిన ఉద్యోగ సంఘాలు

హనుమకొండ, నవంబర్ 11 : విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, కొడంగల్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డిపై జరిగిన దాడిని ఉద్యోగ సంఘాల నేతలు ఖండించారు. జిల్లా టీఎన్జీవో, టీజీవో, ట్రెస్సా టీపీఆర్ఎం ఈఏ అసోసియేషన్ల అధ్యక్షులు ఆకుల రాజేందర్, ఎన్నమనేని జగన్‌మోహన్‌రావు, ఏవీ భాస్కర్, కోడం రవిప్రకాశ్ విడివిడిగా ప్రకటనలు విడుదల చేశారు. దోషులు ఎంతటి వారైన కఠినంగా శిక్షించాలని, ఉద్యోగులుగా విధి నిర్వహణ తప్పదని, ఏమైనా ఉంటే ప్రభుత్వాన్ని నిలదీయాలిగాని ఉద్యోగులపై దాడి చేయడం ఏంటని ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మంగళవారం ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన చేపడుతారన్నారు.

రక్షణ కల్పించాలి..

ఐనవోలు : ప్రభుత్వ అధికారులకు రక్షణ కల్పించాలని రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్(టెంగ) జిల్లా అధ్యక్షుడు మరుమల్ల మల్లయ్య ఒక ప్రకటనలో కోరారు. సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డిపై దాడి చేసి వాహనాలను ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మళ్లీ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వరకట్న వేధింపులతో మహిళ ఆత్మహత్యాయత్నం

ఐనవోలు, నవంబర్ 11 : వరకట్న వేధింపులతో మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వనమాలకనపర్తి గ్రామానికి చెందిన రిపక సంగీతకు విజయ్‌తో రెండు సంవత్సరాల క్రితం పెళ్లి అయింది. వీరికి సంతానం లేదు. భార్యభర్తలకు తరుచూ గొడవలు జరుగుతుండేవి. కాగా, నెల క్రితం భర్త విజయ్ కనిపించకపోవడంతో సంగీత పోలీసులను ఆశ్రయించింది. దీంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కుటుంబ సభ్యులు భర్త ఆచూకీ కోసం వేతికే ప్రయత్నం చేయకపోవడంతో ఆదివారం తన అత్తామామ, బావను నిలదీసింది. కుటుంబ సభ్యులు నీ భర్త విజయ్ వేరే అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడని చెప్పి, సంగీతను దూషించారు. దీంతో మనస్తాపం చెందిన సంగీత ఆదివారం సాయంత్రం నిద్రమాత్రలు మింగి పెద్ద మనుషులకు వాట్సాప్‌లో సమాచారం అందించింది. పెద్ద మనుషులు పోలీసులకు విషయం చెప్పగా, ఎస్సై శ్రీనివాస్ ఘటన స్థలానికి చేరుకొని సంగీతను హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం సంగీత ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. వరకట్న వేధింపులకు గురి చేయడం, సంగీత ఆత్మహత్యాయత్నం చేసుకోవడానికి భర్త విజయ్, అత్తామామ స్వరూప, ఎల్లాస్వామి, బావ రాజేశ్ ప్రేరేపించారని ఆమె తండ్రి ఆకులపల్లి యాదగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 11 : డిసెంబర్ 4న దేశవ్యాప్తంగా జరిగే నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేపై ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీఈవో వాసంతి అన్నారు. భీమారంలోని స్కిల్ స్టార్క్ పాఠశాలలో సమీక్ష నిర్వహించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులతో ప్రశ్నపత్రాలపై చర్చించాలని, తరగతి గదిలో ఎన్ ఏఎస్‌పై శిక్షణ ఇచ్చేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాంపై శ్రద్ధ వహించాలన్నారు.

బంధన్ హాస్పిటల్‌పై చర్యలు తీసుకోవాలి

డీఎంహెచ్‌వోకు బాధితుల ఫిర్యాదు

వరంగల్, నవంబర్ 11 : నగరంలోని పద్మాక్షి రోడ్డులోని బంధన్ హాస్పిటల్‌పై చర్యలు తీసుకోవాలని బాధితుడు లింగబత్తిని కృష్ణ సోమవారం డీఎంహెచ్‌వో కార్యాయలంలో డీఎంహెచ్‌వో అప్పయ్యకు ఫిర్యాదు చేశారు. ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందించక నిర్లక్ష్యం చేశారన్నారు.

GENERAL NOTICE

It is to bring the notice of general public that the House property bearing H.No. 3-816 (Old) correspondent to its New GWMC H.No. 3-13-120, measuring to an extent of 400.00 Sq.yards, situated at Kumarpally, Hanamkonda District, within the following boundaries, East: House of Md. Gouse, West: House of Kotagiri Jagan, North: Land of Syedani Begum, South: Kumarpally Road is belongs to my clients Samdani Begum, W/o. Late Saru Khan and her other family members, in this regard a civil suit for partition and separate possession was filed vide O.S.No. 1889 of 2022 on the file of Hon'ble IV Addl. Junior Civil Judge, at Hanamkonda, in the said suit the Hon'ble Court passed a Preliminary Decree and Judgment, Dt: 28-08-2024 infavour of Samdani Begum declaring her 1/10th share in the above mentioned property by declaring the Registered Document Nos. 5263/2016, 5265/2016, 5264/2016, 6430/2016, 396/1982, 262/1996 and 886/1996 as null and void and not binding on Samdani Begum. Hence, it is cautioned to the general public not to enter any sale transaction/agreement with regard to the said house property. If any such transaction created the same will be at own peril and the said transaction will be treated as null and void in the Court of law. Hence this notice.

MOHAMMED AZAM, ANEES FATHIMA, M.K. TANVEERUDDIN, MOHAMMED AKRAM SHAREEF, Advocates
H.No. 11-23-1419/1, Deshaipet Road, Warangal, **Cell: 8801177977.**

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, నవంబర్ 11 : హనుమకొండ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ఈసీ సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు చైతన్యపురి కాలనీ, బ్యాంక్ కాలనీ, టీచర్స్‌కాలనీ ఫేస్-1, గోపాల్‌పూర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కల్లు మండువా జంక్షన్, ఎఫ్‌సీఐ కాలనీ, శివసాయి కాలనీ, విద్యార్థి స్కూల్, వెంకటేశ్వర కాలనీ, అరుణోదయ కాలనీ, బృందావన్ కాలనీల్లో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, the undersigned **MANORANJAN POLALA, S/o. POLALA THIRUPATHI REDDY,** R/o. H.No. 1-7-1229, Advocates Colony, Road No. 3, Hanamkonda, Hanumakonda District - 506001, TG, India, have changed my name to **POLALA MANORANJAN REDDY** and solemnly declare.
NTW-000

CHANGE OF NAME

★I, **MADI SRILATHA W/o MADIREDDY RAMCHANDRA REDDY** (Old Name) R/o. H.No. 1-9-735/2, Postal Colony, Subedari, Hanamkonda, Hanumakonda Dist. TG, India, I have changed my name from **MADI SRILATHA** to **EDUNOORI JYOTHI.**
NTW-000

CHANGE OF NAME

★I, the undersigned **SRUJANA POLALA, W/o. POLALA MANORANJAN,** R/o. H.No. 1-7-1229, Advocates Colony, Road No. 3, Hanamkonda, Hanumakonda District - 506001, TG, India, have changed my name to **POLALA SRUJANA REDDY** and solemnly declare.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి

బల్దియా గ్రీవెన్స్‌లో బాధితుల నుంచి వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, నవంబర్ 11 : కాలనీల్లో కనీస వసతులు కల్పించాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేకు వివిధ కాలనీల ప్రజలు విన్నవించారు. సోమవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో కమిషనర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. గ్రీవెన్స్‌లో ఎక్కువగా ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. 40వ డివిజన్‌లోని ముకుంద కాలనీలో పార్కును అభివృద్ధి చేయాలని కార్పొరేటర్ మరుపల్ల రవి కమిషనర్‌కు విన్నవించారు. 1,800 గజాల స్థలంలో పార్కును అభివృద్ధి చేయడంతో పాటు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని, వీధి దీపాలు అమర్చాలని ఆయన కోరారు. 41వ డివిజన్ విశ్వనాథ కాలనీలో కోతుల బెడద తీవ్రంగా ఉందని కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. గవిచర్ల క్రాస్ రోడ్డులోని రుద్రమనగర్, పోలీస్ కాలనీలో తాగునీటి సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నామని, నల్లా కనెక్షన్లు ఇప్పించాలని, స్వచ్ఛ ఆటో సౌకర్యం కల్పించాలని, వీధి దీపాలు అమర్చాలని కాలనీ వాసులు కమిషనర్‌ను కోరారు. జాన్‌పీరీలు ఆదర్శనగర్‌లో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని కాలనీ వాసులు, 10వ డివిజన్ పద్మాక్షి కాలనీలో రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కాలనీ అభివృద్ధి కమిటీ వినతిపత్రం అందజేశారు.

గ్రీవెన్స్‌లో గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేకు బాధితుల వినతులు

శ్రీదేవి ఏషియన్ మాల్ సందులో ప్రభుత్వ భూమిని ఆక్రమించి దేవిక ఆస్పత్రి నిర్మిస్తున్నారని, టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కార్పొరేటర్ రావుల కోమల ఫిర్యాదు చేశారు. గ్రీవెన్స్‌లో 67 వినతులు వచ్చాయి. టౌన్ ప్లానింగ్ విభాగానికి 35, ఇంజినీరింగ్ విభాగం 7, ప్రజారోగ్య విభాగం 7, పన్నుల విభాగం 9, తాగునీటి సరఫరాపై 9 వినతులు వచ్చాయి. ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్‌వో రాజారెడ్డి, ఎంహెచ్‌వో రాజేశ్, హెచ్‌వో రమేశ్ పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై అసంతృప్తి..

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనపై కమిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కౌన్సిల్ హాల్‌లో ఎల్ఆర్ఎస్, శానిటేషన్‌పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వేల సంఖ్యలో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఎప్పటికి క్లియర్ చేస్తారని ప్రశ్నించారు. పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని టౌన్‌ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. గ్రేటర్‌లో శానిటేషన్ వ్యవస్థపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, మెరుగైన సేవలు అందించాలన్నారు.

బాలగోపాల్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 11 : డాక్టర్ బాలగోపాల్ అందరి వాడు, విద్యార్థులు ఆయనను రోల్ మోడల్‌గా తీసుకోవాలని విశాఖపట్నానికి చెందిన ప్రముఖ న్యాయవాది జహా అరా అన్నారు. కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన సెనేట్ హాల్‌లో 14వ బాలగోపాల్ స్మారక ఉపన్యాస కార్యక్రమం 'స్త్రీల హక్కులు: రోల్ ఆఫ్ జ్యుడీషియరీ' అనే అంశంపై నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 1991 ఆర్థిక సంస్కరణల తర్వాత దేశంలో విస్తృత మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. కార్యక్రమంలో న్యాక్ పూర్వ సంచాలకులు వీఎస్ ప్రసాద్, సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ హరగోపాల్, రిజిస్ట్రార్ మల్లారెడ్డితో పాటు బాలగోపాల్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా దూరవిద్య పీజీ పరీక్షలు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 11 : కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్య పీజీ మొదటి సంవత్సర పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు పరీక్షల నియంత్రణ అధికారి నరసింహాచారి తెలిపారు. నగరంలోని పలు కేంద్రాల్లో అదనపు పరీక్షల నియంత్రణ అధికారి నరేందర్‌తో కలిసి ఆయన పరీక్షల తీరుతెన్నులను పరిశీలించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

హనుమకొండ, నవంబర్ 11 : వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ మాదాజి కుటుంబానికి తెలంగాణ వెటర్నరీ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కార్యవర్గం రూ. 50వేల ఆర్థికసాయం అందజేసింది. ఈ నెల 1న మాదాజి మరణించిన నేపథ్యంలో సోమవారం బాలసముద్రంలోని ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, చెక్కు అందజేసినట్లు కార్యవర్గ సభ్యులు తెలిపారు. అసోసియేషన్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాము, ట్రెజరర్ బాలాజీ, ఉపాధ్యక్షుడు మురళీధర్‌రావు, వేణుగోపాల్‌రావు, ప్రవీణ్‌కుమార్, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, అసిస్టెంట్ డైరెక్టర్ సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.



జీల్గులలో మృతురాలి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ పరామర్శ

ఎల్కతుర్తి, నవంబర్ 11 : మండలంలోని పెంచికల్‌పేట, జీల్గుల, ఎల్కతుర్తి, కోతులనడుమ గ్రామాల్లోని ఇటీవల మృతి చెందిన, శస్త్ర చికిత్సలు చేయించుకున్న బాధిత కుటుంబసభ్యులను సోమవారం హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ పరామర్శించారు. అలాగే కోతుల నడుమలో బీఆర్ఎస్ యూత్ నాయకుడు శ్రీకాంత్ వివాహ రిసెప్షన్‌కు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిట్టల మహేందర్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, నాయకులు తంగెడ నగేశ్, కడారి రాజు, దేవేందర్‌రావు, బోయినపల్లి బాపురావు, గడ్డం రవి, పెద్ది తిరుపతిరెడ్డి, చెవుల కొమురయ్య, యాళ్ల మోహన్‌రెడ్డి, సామల రాజశ్రీనివాస్‌రెడ్డి, గడ్డం మధూకర్, వేముల శ్రీనివాస్, రావుల ప్రదీప్, చిలుముల భాగ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

దామెర, నవంబర్ 11 : మండలంలోని ఓగులాపురం శివారులోని మైనార్టీ పాఠశాల, కళాశాలలో అబ్దుల్‌కలాం ఆజాద్ జన్మదినం సందర్భంగా సోమవారం విద్యా దినోత్సవం నిర్వహించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధునిక సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణిస్తూ అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి సైలానీబాబా, ప్రిన్సిపాల్ రమేశ్‌లాల్ హట్కర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మన్నెం ప్రకాశ్‌రెడ్డి, నాయకులు గుడిపాటి శ్రీధర్‌రెడ్డి, జక్కుల రవీందర్, దుబాసి రాధాకృష్ణ పాల్గొన్నారు.

మైనార్టీలు ఆర్థికంగా ఎదగాలి..

వరంగల్ : మైనార్టీలు ఆర్థిక, సామాజిక రంగాల్లో అభివృద్ధి చెందాలని కాకతీయ యూనివర్సిటీ జీవశాస్త్ర ప్రొఫెసర్ ముస్తఫా అన్నారు. ములుగు రోడ్డులోని మైనార్టీ గురుకుల పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవంతో పాటు మైనార్టీ సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో హజ్రత్ సయ్యద్ మహ్మద్ బియాబానీ ఖాద్రీ, రిటైర్డ్ విజలెన్స్ ఇన్‌స్పెక్టర్ అక్బరుద్దీన్, ప్రధానోపాధ్యాయుడు జంగా సతీశ్ పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో..

హనుమకొండ : కలెక్టరేట్‌లో మౌలానా అబ్దుల్ కలాం చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. జాతీయ విద్యా దినోత్సవం కలెక్టరేట్‌తో పాటు మైనారిటీ సంక్షేమ హాస్టల్స్‌లో జరుపుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేశ్, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి మురళీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

సహస్ర లింగాలతో సిద్ధేశ్వరునికి అలంకరణ

హనుమకొండ, నవంబర్ 11 : హనుమకొండ పద్మాక్షి కాలనీలోని సిద్ధేశ్వరాలయంలో కార్తీక మాసోత్సవ పూజలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం సిద్ధేశ్వరున్ని సహస్ర లింగాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకుడు సిద్ధేశుని సురేశ్‌కుమార్ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

వెయ్యి లింగాలతో అలంకరించిన సిద్ధేశ్వరుడు

ఎస్సీ ఎస్టీ కేసులు త్వరగా పరిష్కరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

- 15 రోజుల్లో నివేదిక అందజేయాలి
- ప్రతి మూడు నెలలకు ఒకసారి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సమావేశం నిర్వహించాలి
- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

హనుమకొండ, నవంబర్ 11 : ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, 15 రోజుల్లో పరిష్కరించి నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో భూములు, అట్రాసిటీ సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో నమోదైన అట్రాసిటీ కేసులు, వాటి పురోగతి వివరాలను డీసీపీలు రవీందర్, సలీమా, ఏసీపీలు తిరుమల్, దేవేందర్‌రెడ్డి, తిరుపతి, కిశోర్ కుమార్ కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన పలు భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల గురించి వివరించారు. ఈ కేసుల పరిష్కారం ఎన్ని రోజుల్లో చేస్తారని హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేశ్, నారాయణ, పోలీస్ అధికారులను చైర్మన్ అడిగారు. అదే విధంగా ఈ కేసుల్లో ఎంతమంది బాధితులకు పరిహారం అందిందని జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీలతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. హసన్‌పర్తి మండలం మునిపల్లిలో దళితుల భూ సమస్యకు సంబంధించి వారం రోజుల్లో నివేదిక అందజేయాలని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను నిర్వహించాలన్నారు. ప్రతి నెలా చివరి వారంలో సివిల్ రైట్స్ డే తప్పకుండా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు సూచించారు. దీని నిర్వహణకు సంబంధించి సంవత్సర కాలానికి తహసీల్దార్, ఎస్సై కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల బాధితులకు పరిహారం అందించేందుకు, ఎస్సీ, ఎస్టీ స్టడీ సర్కిల్స్‌లో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ నెల 18న ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి మాట్లాడనున్నట్లు తెలిపారు. కేసుల్లో తీవ్రతను బట్టి స్టేషన్ బెయిల్ ఇవ్వాలని పోలీసు శాఖకు సూచించారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. జిల్లాలో నమోదైన మొత్తం 21 కేసులపై తహసీల్దార్ల నుంచి ప్రాథమిక నివేదికలు అందాయని, వాటిపై 15 రోజుల్లో సమగ్ర నివేదికను కమిషన్‌కు అందజేస్తామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, డీఆర్వీ వైవీ గణేశ్, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నునావత్ రాంబాబు నాయక్, రేణికుంట్ల ప్రవీణ్ కుమార్, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు ఈవీ శ్రీనివాస్‌రావు, పుట్ట రవి, జవహర్‌లాల్ నాయక్, చుంచు రాజేందర్, రడపాక పరంజ్యోతి, సింగారపు రవిప్రసాద్ పాల్గొన్నారు.

కేయూను సందర్శించిన చైర్మన్..

హనుమకొండ చౌరస్తా : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, రాంబాబు నాయక్, రేణుకుంట్ల ప్రవీణ్, ఇతర కమిషన్ సభ్యులతో కలిసి కేయూ సందర్శించారు. కమిటీ హాల్‌లో వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ మల్లారెడ్డి, ఇతర అధికారులతో కలిసి వివిధ అంశాలపై చర్చించారు. మహిళా ఇంజినీరింగ్ కళాశాల సెమినార్ హాల్‌లో విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం వీసీ, రిజిస్ట్రార్ వీరిని సన్మానించారు.

గంజాయి బ్యాచ్‌పై కేసు నమోదు

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

నయీంనగర్, నవంబర్ 11 : స్విగ్గీ డెలివరీ బాయ్‌ను చితకబాదిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు కేయూ పోలీసులు తెలిపారు. ఆదివారం గంజాయి మత్తులో వీరంగం అంటూ 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో వార్త ప్రచురితం అయిన విషయం తెలిసిందే. పలివేల్పులకు చెందిన దేవరకొండ సునీల్ అర్ధరాత్రి స్విగ్గీ ఆర్డర్ చేయగా, కమ్మరివాడకు చెందిన డెలివరీ బాయ్ రాజేశ్, అతడి స్నేహితుడు డెలివరీ ఇచ్చేందుకు వెళ్లారు. ఈ క్రమంలో ఫోన్‌లో లేడీస్ పొటోలు తీస్తావా అంటూ వారిపై సునీల్, మరికొందరు దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. సునీల్‌కు సహకరించిన బండారి నవీన్, వినయ్, రాంచరణ్, సుమంత్‌పై అటెమ్ప్ట్ మర్డర్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం వారు పరారీలో ఉన్నారని, త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

నయీంనగర్, నవంబర్ 11 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన కేయూ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమిడికి చెందిన మూల రాజిరెడ్డి సీతానాగారంలో అతడి బంధువు చనిపోవడంతో వెళ్లాడు. తిరిగి వస్తున్న క్రమంలో ముచ్చర్ల చెరువు వద్ద బైక్ అదుపుతప్పి పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని ఎంజీఎం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

ట్రాక్టర్-కారు ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు

కమలాపూర్, నవంబర్ 11 : మండలంలోని కానిపర్తి గ్రామం వద్ద తెల్లవారుజామున ట్రాక్టర్-కారు ఢీ కొన్న ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలైనట్లు ఎస్సై వీరభద్రరావు సోమవారం తెలిపారు. ఉప్పల్ గ్రామానికి చెందిన మొండెద్దుల నరేశ్ ట్రాక్టర్‌లో గడ్డి కట్టల లోడ్‌తో వేగంగా వస్తూ కారును ఢీ కొట్టినట్లు చెప్పారు. కారులో ఉన్న శంభునిపల్లికి చెందిన పెండ్యాల ప్రభాకర్‌రెడ్డి, అతడి భార్య భాగ్యలక్ష్మికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. వారి అల్లుడు దేవేందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ నరేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

కమలాపూర్‌లో యువకుడికి గాయాలు..

కమలాపూర్ : మండలంలోని భీంపల్లి గ్రామానికి చెందిన పోశాల వరుణ్‌కు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైనట్లు సోమవారం గ్రామస్తులు తెలిపారు. వరుణ్ ద్విచక్ర వాహనంపై జమ్మికుంట నుంచి స్వగ్రామం భీంపల్లికి వస్తున్నాడు. అంకుషాపూర్-భీంపల్లి మధ్య బైక్ అదుపుతప్పి కిందపడిపోగా, తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం హనుమకొండకు తరలించినట్లు చెప్పారు.

గుట్కాలు పట్టివేత

వేలేరు, నవంబర్ 11 : మండలంలోని కన్నారం గ్రామానికి చెందిన జక్కుల రాజు నిషేధిత పొగాకు ఉత్పత్తులు, గుట్కాలు విక్రయిస్తుండగా పట్టుకుని సీజ్ చేసినట్లు వేలేరు ఎస్సై సురేశ్ తెలిపారు. రాజుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

కాలిపోయిన గడ్డికట్టలను చూపిస్తున్న రైతులు రాజయ్య, భిక్షపతి

గడ్డి కట్టలు కాల్చిన గుర్తు తెలియని వ్యక్తులు

వేలేరు, నవంబర్ 11 : గుర్తు తెలియని వ్యక్తులు పశువుల మేత, వ్యవసాయ పంపు మోటర్, కరెంట్ స్టార్టర్లను తగులపెట్టిన ఘటన వేలేరులో సోమవారం జరిగింది. రైతులు సూత్రపు రాజయ్య, భిక్షపతి తెలిపిన వివరాల ప్రకారం.. వారికి చెందిన వ్యవసాయ క్షేత్రం వద్ద పశువుల మేత కోసం ఏర్పాటు చేసుకున్న గడ్డి కట్టలు, వ్యవసాయ పంపుసెట్, కరెంట్ స్టార్టర్లను గుర్తు తెలియని దుండగ